

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 30 నవంబరు 2025

పేజీలు 8


## కోటెకల్ కొండల మధ్య

# మృత్యుఘోష..!



సతీష్, మీనాక్షిల కుమారుడు రిత్విక్ ( ఫైల్ ఫోటో )



మీనాక్షి మేనల్లుడు భవిత్ గౌడ్ ( ఫైల్ ఫోటో)



మీనాక్షి తండ్రి వెంకటేశప్ప ( ఫైల్ ఫోటో)



సతీష్, మీనాక్షిల (ఫైల్ ఫోటో )

- మంత్రాలయం వెళ్తూ.. అనంతలోకాలకు
- కారు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం..
- జాతీయ రహదారి 167 పై రెండు కార్లు ఢీ
- నుజ్జునుజ్జు అయిన డిజైర్ వాహనం
- మృతులందరూ కర్ణాటక వాసులు
- ఇద్దరు కన్నడీగులు పరిస్థితి విషయం
- స్వల్ప గాయాలతో బయటపడిన ఫార్చునర్ వాహనదారులు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఐజీ కొయ ప్రవీణ్,ఎమ్మెల్యే బి.వి నాగేశ్వరరెడ్డి ,జేసీ నూరుల్ కమర్

**ఎమ్మిగనూరు ప్రతినిధి / టౌన్ ,మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో వరస రోడ్డు ప్రమాదాలు ప్రయాణికులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవలనే బెంగళూరు జాతీయ రహదారిపై బస్సు దగ్ధమై 19 మంది అగ్నిలో ఆహుతి అయిన సంఘటన మరవక ముందే, మూడు రోజులగా జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఉన్న 167 జాతీయ రహదారిపై మృత్యు ఘోషలు వినిపిస్తున్నాయి. కారు ప్రమాదంలో మొన్ననే ఒకరు చనిపోతే శనివారం అదే రహదారిపై రెండు కార్లు ఢీకొని ఐదు మంది అసువులు బాశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారుల మృతదేహాలను చూసి పలువురు హృదయాలను కలిచివేసింది.

కుటుంబంతో కలిసి శుక్రవారం ఆ సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల జంట పెళ్లిరోజు వేడుకులు చేరుకుంది.. వీకెండ్ కావడంతో మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి కర్ణాటక ప్రాంతం నుండి బయలదేరారు. మరో గంటలోపు మంత్రాలయంకు చేరుకుంటారు అనుకుంటే ఎదురుగా వస్తున్న కారుతో మృత్యుఒడికి చేరుకుంటామని వారికి తెలియలేదు.. సరిగ్గా తెల్లవారుజామున 4.30 గంటలకు నిద్రలో ఉన్న కుటుంబానికి కోటేకల్ కొండల మధ్య మృత్యు కాటేసింది. ఒకే కారులో ప్రయాణిస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఐదు మంది దుర్మరణం చెందిన ఘటన శనివారం ఎమ్మిగనూరు మండలం కోటెకల్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది.

మిగతా 2లో



మృతి చెందిన మృతదేహాలు దృశ్యం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డిఐజీ కొయ ప్రవీణ్



ప్రమాదంపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే బివి

## నగరాభివృద్ధి కోసం

# పోరాటానికి సిద్ధం

- అడ్డుపడే వారిపై కేసులు వేసేందుకు వెనుకాడను
- రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో నగరాభివృద్ధికి నాంది
- ఘాటుగా స్పందించిన మంత్రి భరత్




మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కర్నూలు నగరాభివృద్ధికి అడ్డుపడే వారితో పోరాటానికి సిద్ధమని, అడ్డుపడే వారిపై కేసులు వేసేందుకు వెనుకాడనని మంత్రి టీ జీ భరత్ స్పష్టం చేశారు. నగరం నడిబొడ్డున వున్న ఏ,బీ,సీ క్యాంపులలో హై కోర్ట్ బెంచ్ తెచ్చేందుకు ప్రయత్నం చేస్తుంటే, తనకేదో లబ్ధి చేకూరుతుంది అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి దుష్ప్రచారాన్ని సహించనని ఆయన ఘాటుగా చెప్పారు. ఏ, బీ, సీ క్యాంపుల్లో నివాసం ఉంటు న్న వారు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాన ని ఆయన అన్నారు. నగర అభివృద్ధి తన లక్ష్యమని, తన కుటుంబానికి అడ్డదారుల్లో డబ్బు సంపాదించుకోవలసిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం, స్థానికంగా తాము చిత్తశుద్ధితో కష్టపడిపనిచేస్తున్నామని, ఇటువంటి సమయంలో కొందరు తమపై చేస్తున్న దుష్ప్రచారం

మిగతా 2లో

# ప్రభుత్వాసుపత్రిని కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం




శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రి, కలెక్టర్

- టీజీవీ సంస్థ నుండి సిఎస్ఆర్ ఫండ్స్ రూ.41 లక్షలు మంజూరు
- పేయింగ్ బ్లాక్ ప్రారంభోత్సవం
- రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ.భరత్

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డా.ఏ సిరిలు అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో పేయింగ్ బ్లాక్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మిగతా 2లో

# పచ్చదనం పై వేటు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సిల్వర్‌జూబ్లీ కళాశాల సమీపం లోదాదాపు 50సం॥ల వయసు ఉన్న వేప చెట్టును నరికేశారు. ప్రభుత్వం చెట్లు పెంచి అహ్లాద కరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నప్పటికీ కొంతమందిస్వార్ధపరులు తమ స్వార్ధం కోసం పచ్చదనాన్ని

మిగతా 5లో



చెట్టును నరికివేసిన దృశ్యం

## తహశీల్దార్ కార్యాలయంలో

# వ్యక్తి పై దాడి

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** తహశీల్దార్ కార్యాలయంలో రవిశంకర్ అనే వ్యక్తిపై దాడి జరిగిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు కర్నూలు రూరల్ పరిధిలో భూ వివాదానికి సంబంధించి తనపై దాడి చేయడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలోని

మిగతా 2లో



గాయపడిన రవి శంకర్

Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అశోక్ నగర్ శాఖ

ఇ.నెం. 45/24, శ్రీ ఆంజనేయ స్వామి గుడి ఎదుట, అశోక్ నగర్, కర్నూలు
అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/8(6)

దిగువ వారికి — తేది: 20.11.2025

దరఖాస్తుదారు : మెస్సర్స్ పిసిఎస్ ఏజన్సీస్, యజమాని: శ్రీ పల్లె ఆనంద్ కుమార్, షాప్ నెం. 18, 3వ అంతస్తు, స్కంద షాపింగ్ మాల్, చాంద్ ప్లాజా, కర్నూలు - 518001 .
యజమాని: శ్రీ పల్లె ఆనంద్ కుమార్, తండ్రి: పల్లె చిన్న సోమన్న, ఇ.నెం. 91-4-113, కెవిబి రెడ్డి కాలనీ, స్టాంటన్ పురం, వెంకట రమణ కాలనీ, కర్నూలు- 518003.

సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని రాబట్టుకొనుటకు శ్రీ **వల్లె ఆనంద్ కుమార్**కి చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూర్డ్ క్రెడిటార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అశోక్ నగర్** శాఖ (02931) వారు, నిర్దేశించిన సమయంలోగా బకాయిలను చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద 26.05.2025 తేదీగల డిమాండ్ నోటీస్ జారీ చేశారు. నిర్దేశించిన కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6/8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి 20.08.2025న స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా, బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని మీరు చెల్లించలేదు. అందువలన, ఈనోటీస్ అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించేందుకు మాకు తప్పని సరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది, సమయం మరియు ఇ-వేలం నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడును.

అందువలన, అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ లోగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, బ్యాంక్‌కు అయిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు చెల్లిస్తే ఆస్తి అమ్మకానికి ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించబడిన విధంగా మీ ఆస్తిని మీరు విడిపించుకొన వచ్చును.

ఆస్తి షెడ్యూలు: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధిలోని, కర్నూలు నగర పాలక సంస్థ ఏరియా హద్దులలో, 91వ వార్డులో ఉన్న, మామిదాలపాడు గ్రామ సర్వే నెం.75లో ప్లాట్ నెం. 12 (తూర్పు వైపు భాగం), 133.33 చ.గజాలలో 66.66 చ.గజాల విస్తీర్ణపు భూమిలో ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 500 చ.అ., మొదటి అంతస్తు 500 చ.అ., అసెస్‌మెంట్ నెం. 1016085413తో డి.నం. 91/4-113 గల నివాసిత ఇల్లు యావత్తు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: సందు రస్తా; పశ్చిమం: అదే ప్లాటులో మిగిలిన, నాగేశ్వర రావు యొక్క అర్థ భాగం స్థలం; ఉత్తరం: సురేష్ బాబు యొక్క, మిగిలిన ఇంటి అర్ధ భాగం కానుక; దక్షిణం: 33 అడుగుల వెడల్పు రోడ్డు.

ప్రదేశం:కర్నూలు, తేది: 20.11.2025, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# కోటెకల్ కొండల మధ్య.. మృత్యుఘోష..!

(మొదటి పేజి తరువాయి)

రెండు కార్లు ఢీకొన్న ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్లితే.. కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్‌హోసనల్లి మండలం బంగారుపేటకు చెందిన సతీష్ కుమార్ గౌడ్ ( 34), మీనాకి ( 32) మీనాక్షి తండ్రి వెంకటేశప్ప (72), సతీష్ కుమారుడు రుత్విక్ గౌడ్ (04), మీనాక్షి మేనల్లుడు భవిత్ గౌడ్ ( 05)లు అక్కడిక్కడే మృతి చెందారు. వారు ప్రయాణిస్తున్న కెఎ 07బి 9672 సిఫ్ట్ డిజర్ కారులో మొత్తం 7 మందిలో ఐదు మంది మృతి చెందగా, కారు డ్రైవర్ చేతన్‌తో పాటు మీనాక్షి తల్లి గంగమ్మకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు మెరుగైన చికిత్స కోసం తరలించారు. హైదరాబాద్ నుండి ఆదోనికి వెళుతూన్న ఏపి39 ఎస్ఎస్ 2020 నెంబర్ గల ఫార్చునర్ కారులో ప్రయాణిస్తున్న నలుగురికి కార్ బెలున్స్ తెర్చుకోవడంతో స్వల్ప గాయాలతోబయటపడ్డారు.అయితేకారు మాత్రం పూర్తిగా దెబ్బతింది. మృతి చెందిన మృతదేహాల ను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు ఎమ్మిగనూరు గ్రామీణ సీఐ చిరంజీవి, ఎస్ఐ శ్రీనివాసులు, పిఎస్ఐ మల్లికార్జునలు వెల్లడించారు.

**★ రాత్రి ప్రమాదాలు అరికట్టేందుకు ఫేస్‌వాష్ కేంద్రాలు ఏర్పరుస్తాం - డిఐజీ కొయ ప్రవీణ్ :** జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల ను దృష్టిలో పెట్టుకొని అందుకు కారణమైన డ్రైవర్ల నిద్రావస్థను పోగొట్టేందుకు ఫేస్‌వాష్ కేంద్రాలను ఏర్పరుస్తామని కర్నూలు రేంజ్ డిఐజీ కొయ ప్రవీణ్ వెల్లడించారు. శనివారం కోటెకల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనను ఆయన పరిశీలించిన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుండి వస్తున్న జాతీయ రహదారిలో కూడా ఫేస్‌వాష్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏఎస్పీ హుసేన్ పీరా, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవిలకు ఆదేశించారు. దీంతో ప్రమాదాలను అరికట్ట వచ్చని సూచించారు. బెంగళూరు హైవేలో ఇలాంటి చర్యలు తీసుకున్నామన్నారు.

**★ రోడ్డు ప్రమాదాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి - ఎమ్మెల్యే బి.వి :** కోటెకల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడం చాలా బాధకరమని, ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఎలా అరికట్టాలనే అంశాలపై దృష్టి సారించడం జరుగుతుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం సంఘటన స్థలాన్ని ఆయన చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన కర్ణాటక వాసుల కటుంబాలకు అండగా ఉండి సహకారం అందిస్తామన్నారు. మా ప్రాంతంలో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటూ ఉండడం చాలా బాధకరంగా ఉందన్నారు.

**★ సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు :** జాతీయ రహదారి 167పై శనివారం తెల్లవారుజామున కారు ప్రమాదంలో ఐదుగురు మరణించిన విషయాన్ని తెలుసుకున్న కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్, ఆదోని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ కొండయ్య, ఎమ్మిగనూరు తహశీల్దార్ శేషఫణి, ఆర్అండ్‌బి డిఈ, ఎమ్మిగనూరు, మంత్రాలయం సీఐ,ఎస్ఐలు శ్రీనివాసులు, మధుసుదన్‌రెడ్డి, ఆర్టీఓ అవేజ్ తదితరులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

**★కునుకు పాటుతోనే ప్రమాదం :** రాత్రివేళ సుదూర ప్రాంతాల నుండి వాహనాల్లో వస్తున్న డ్రైవర్లు అలా కునుకు తీసి ఇలాంటి ప్రమాదాలు తెచ్చిపెడుతున్నారని అధికారులు, ప్రజా ప్రతినిధిలు వాపోతున్నారు. కోటెకల్ వద్ద జరిగిన ప్రమాదానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన కారు డ్రైవర్ కునుకు పాటుతోనే ఎదురుగా వస్తున్న కారుని ఢీకొట్టి ఐదుగురు మరణానికి కారకులు అయ్యారని ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు, ప్రతినిధులు భావించారు.





ప్రమాదానికి గురైన కార్ల దృశ్యం

# నగరాభివృద్ధి కోసం పోరాటానికి సిద్ధం

(మొదటి పేజి తరువాయి)

తగదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం18,8,45వ వార్డుల్లో రూ.1.61కోట్లఅభివృద్ధిపనులకుమంత్రి, చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి భూమిపూజలు నిర్వహించారు.18వ వార్డు జొహరపురం కేసీ కెనాల్ ప్రక్కనున్న క్రైస్తవుల స్మశాన వాటికలో రూ.18 లక్షలతో మౌలిక వసతుల పనుల ప్రారంభోత్సవం, 8వ వార్డు పెద్ద పడఖాన కమ్యూనిటీ హాల్ వెనుక దండేగేరి ప్రాంతాల్లో రూ.62 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి,45వవార్డు వెంకట రమణ కాలనీ-ప్రీమ్‌నగర్ కాలనీల్లో రూ.49 లక్షలతో సీసీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ"పండ్లుకాసే చెట్టుపైనేరాళ్లుపడతాయి" అనే సామెతను ఉదాహరిం చారు. పనిచేస్తున్న తమపైనే అవాస్తవాలు, దుష్ప్రచారం జరుగు తోందని మండిపడ్డారు. నగరాభివృద్ధి పరంగా హైకోర్టు బెంచ్ నగర నడిబొడ్డున ఏర్పడటంఎంతో ముఖ్యమని, ఏ-బి-సి క్యాంపుల్లో ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా కర్నూలు అభివృద్ధి గురించే ఆలోచన మొదటుంటుందని, గతంలో కర్నూలు కోసం కేంద్ర మంత్రులను కలిసి వచ్చిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని, ప్రజల ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కొన్ని పత్రికలు ప్రచారం చేస్తున్న అవాస్తవ కథనాలను న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. ఓర్వకల్లులో వేల కోట్ల పెట్టుబడులు, వేలాది యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్న సమయంలో కొందరు దీన్ని కూడా ఓర్వలేక విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా అభివృద్ధికి చంద్రబాబు పూర్తిగా కట్టుబడి ఉన్నారని మంత్రి తెలిపారు. నగరంలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతు న్నామని, గత పాలకులు పూర్తి మౌలిక సదుపాయాల కల్పనను విస్మరించారని పేర్కొన్నారు. క్రైస్తవ స్మశాన వాటికను గతంలో తమ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చేశామని, ఇప్పుడు మళ్ళీ తామే అభివృద్ధి చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు పరమేష్, మాణిక్యమ్మ, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో వ్యక్తిపై దాడి

(మొదటి పేజి తరువాయి)

క్యాజువాలిటీలో చికిత్స తీసుకుంటున్నట్లు రవిశంకర్ తెలిపారు. కర్నూలు రూరల్ రుద్రవరం గ్రామానికి సంబంధించిన సర్వేనెం 608హెచ్‌లో రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద భూ విచారణ జరుగుతున్న నేపథ్యంలో గురునాథ్, గోపాల్‌లు వారి అనుచరులతో తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రాడ్లతో దాడికి పాల్పడినట్లు తెలిపారు. దాడిలో గాయపడిన రవిశంకర్‌ను టుటౌన్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ నాగరాజరావు తెలిపారు.

## సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలు అందించడం అభినందనీయం

**- జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ - పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో సుదీర్ఘ కాలం పోలీసు శాఖలో పనిచేసి పోలీసు సిబ్బంది పదవీ విరమణ పొందడం అభినందనీయమని మీ సేవలు చిరస్మరణీయమని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన రెండవ పట్టణ హెడ్‌కానిస్టేబుల్ ముకుందారెడ్డి, ఆర్మ్డ రిజర్వ్ హెడ్‌కానిస్టుబుల్ నాగేంద్రుడులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సాయుధ బలగాల డిఎస్పీ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు, పాల్గొన్నారు.

# ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డా.ఏ సిరిలు హాజరై రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు ఏసి గదులను ప్రారంభించామని, అందులో మూడు ఏసి రూంలు, ఒక షూట్ రూం ఉన్నట్లు తెలిపారు. ఈ ఫండ్స్ టీజీవి సంస్థల నుండి సిఎస్ఆర్ ఫండ్స్ రూపంలో రూ.41లక్షల నిధులతో పూర్తి చేసినట్లు తెలిపారు. డబ్బులు చెల్లించి వినియోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ ఆలోచన విధానంపై ప్రజల ఆదరణను బట్టి ముందు కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఆసుపత్రి ఇతర విభాగాల్లో ఆధునిక పేయింగ్ బ్లాక్‌లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ పేయింగ్ బ్లాక్ రేట్లు అందరికి అందుబాటులో ఉంటాయన్నారు. కావున అవకాశం ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్యం అందించాలని ఆదేశించారు. కర్నూలు మెడికల్ కళాశాల నందు విద్యను అభ్యసించి దేశ, విదేశాల్లో సేవలందిస్తున్న ప్రముఖ వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే గుజరాత్ ప్రభుత్వంలాగా ఏపి గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు అభివృద్ధి వైపు నడవాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంచుకోవడం ప్రజల బాధ్యత అన్నారు. వైసిపి పార్టీ పిపిపి విధానాన్ని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు. పిపిపి విధానం అమలులోకి వస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం శుక్రవారం రాత్రి ఎమ్మిగనూరు మండలం కోటేకల్ దగ్గర జరిగిన కారు ప్రమాదంలో గాయాలపాలైన వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. మరణించిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎంసి కళాశాల ప్రిన్సిపల్ డా.కె చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మీభాయి, సిఎస్ఆర్ఎంఓ పద్మజ, ఆర్ఎంఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు డా. ప్రవీణ్, రఘునాథ్ రెడ్డి, జగదీష్, ప్రదీప్, రామాంజనేయులు, ఏపిఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పేయింగ్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్



షూట్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్, మంత్రి



రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న మంత్రి, కలెక్టర్

# అసెంబ్లీలో గాయత్రి ప్రతిభ అద్భుతం..

-మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్
-మాక్ అసెంబ్లీలో ప్రతిభను చాటిన గాయత్రికి ఘన సన్మానం
-విద్యార్థినీ గాయత్రిపై ప్రశంసలు కురిపించిన టిడిపి నాయకులు



విద్యార్థినీ గాయత్రిని సన్మానిస్తున్న మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** శాసనసభ విధానాలను అనుభవపూర్వకంగా పరిచయం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ మాక్ అసెంబ్లీలో వెల్దుర్తికి చెందిన విద్యార్థినీ గాయత్రి చూపిన ప్రతిభ అద్భుతంగా ఉందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు టి.బలరాంగౌడ్ ప్రశంసించారు. శనివారం అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టి.బలరాంగౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతిలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో విద్యార్థినీ గాయత్రి తనలోని ప్రతిభను కనబరచి ఆమె చూపిన సమర్థత, ఆత్మవిశ్వాసం యువతకు ఆదర్శమన్నారు. శాసనసభ విధానాలను అనుభవపూర్వకంగా పరిచయం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచిన విద్యార్థినీ గాయత్రి సమకాలిన సామాజిక సమస్యలపై స్పష్టమైన అవగాహన, సమర్థవంతమైన సంభాషణ, నైపుణ్యం, ధైర్యంగా చెప్పిన వ్యాఖ్యానాలు అందరి దృష్టిని ఆకర్శించిందన్నారు. యువతలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమని, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గాయత్రి విజయంపై డిసిఓ శ్రీదేవి, ప్రిన్సిపాల్ లక్ష్మిప్రసూనలు ఆనందం వ్యక్తం చేస్తూ రాజ్యాంగం, ప్రజాప్రతినిధుల భాద్యతలపై మరింత అవగాహన కలిగించడంలో ఈ మాక్ అసెంబ్లీ మంచి వేదికగా నిలిచిందని, భవిష్యత్తులో ప్రజలకు సేవ చేసే మార్గంలో ఇది గొప్ప ప్రేరణ అని తెలిపారు. అందులో భాగంగా విద్యార్థినీ గాయత్రిని శాలువా పూలమాలతో సన్మానించి రూ.10వేలు నగదు బహుమతిని, శాంతి సందేశాన్ని ప్రతిబింబించే గౌతమబుద్ధుడి విగ్రహం అందజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు రామళ్ళకోట రామకృష్ణఆచారి రూ.2,500లు అభినందించారు. ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు రామచంద్రనాయుడు, ఎం.బజారు, విద్యాకమిటీ చైర్మన్ బాబురావు, యూనిట్ ఇంచార్జ్ రాంబాబు, సతీష్, కిరణ్‌లు సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

# నియోజకవర్గ నాయకులకు సవాల్

– రిలే నిరాహారదీక్షకు కౌన్సిలర్లు మద్దత్తు




దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న బిజెపి నాయకుడు మధుసూదన్ శర్మ

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని జిల్లా కావాలని, ఆదోని నియోజకవర్గాన్ని నాలుగు మండలాలుగా చేయాలని బిజెపి నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్లు వెల్లాల లలితమ్మ, సురేష్, బిజెపి నాయకుడు మధుసూదన్ శర్మలు పేర్కొన్నారు. శనివారం ఆదోని సాధన గత పదిహేను రోజులుగా ఆదోని ప్రజలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు బిజెపి కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రిలే నిరాహారదీక్షకు ముస్లీం మైనార్టీ సోదరులు పాల్గొనడం చాలా మంచి శుభ పరిణామమన్నారు. గత వారం రోజులుగా పక్క నియోజకవర్గ నాయకులు టూరిస్టుల మాదిరిగా ఆదోనిలో తమ సొంత పనుల కోసం లేదా పెళ్లిళ్లకు, శుభ కార్యాలకు ఆదోని వచ్చి సొంత వ్యవహారాలు ముగించుకొని పనిలో పనిగా పబ్లిసిటి కోసం ఆదోని ప్రజలు స్వచ్చందంగా చేస్తున్న దీక్షా శిబిరానికి చేరుకొని మా నియోజకవర్గాల తరపున కూడా ఆదోని జిల్లా కావాలని కోరుకుంటున్నామని ఉపన్యాసాలు ఇవ్వడమే కాకుండా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధిపైన కూటమి నాయకులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుపైన విమర్శలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని ఏద్దేవా చేశారు. ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ, మా ఆదోని అభివృద్ధి చెందాలంటే ఆదోని పట్టణాన్ని జిల్లా కేంద్రంగా చేస్తూ, నాలుగు మండలాలుగా చేయాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో అడగడం జరిగింది. అనంతరం మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా ఆదోని ప్రజల అకాంక్షను నేరవేర్చాలని కోరారని ఆయన తెలిపారు. ఆదోని ప్రజలు చేస్తున్న దీక్షా శిబిరానికి వచ్చి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలపై విమర్శలు చేస్తూ, మాట్లాడడం సరైనపద్దతి కాదనిహితవు పలికారు.

# మంత్రి బి.సి చొరవతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి చొరవతో బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల మండల కేంద్రంలోని స్వామి నగర్, సంతపేటలో కేవలం మూడు నెలల వ్యవధిలో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయడం జరిగింది. గత నెల 30వ తేదీన తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న క్రమంలో స్వామి నగర్ సంతపేటలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు విద్యుత్ తీగలు ఇండ్ల మీద వ్రేలాడుతూ ప్రమాదకరంగా మారాయని మంత్రి దృష్టికి తీసుకుకరావడం జరిగింది. దీంతో తోణమే స్పందించి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సమస్యను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. అందుకు స్పందించిన అధికారులు స్వామి నగర్‌లో 6లక్షలు, సంతపేటలో 3లక్షలు మొత్తం 9లక్షల విలువైన 28 నూతన స్థంబాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఆయా కాలనీవారు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి బి.సికి కృతజ్ఞతలు తెలిపారు.



నూతన స్తంభాలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## కేసు నమోదు.. నిందితులు అరెస్టు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**

వెలుగోడు పట్టణానికి చెందిన ప్రాతకోట రమణ ద్వారకానగర్‌లో రెండు పొట్టేళ్లు పోయాయని ఈ నెల 25వ తేదీన వెలుగోడు పోలీసు స్టేషన్ ఎస్సై సురేష్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శనివారం నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే ఫిర్యాదుదారుడు 23వ తేదీ ఆదివారం ఇంటి సమీపంలో పొట్టేళ్లను కట్టివేశాడు. తెల్లవారుజామున వెళ్లి చూడగా అవి కనిపించలేదు. వీటి విలువ రూ.24 వేలు. నిందితులు నల్లకాల్వ గ్రామానికి చెందిన గోవర్ధన్, విష్ణువర్ధన్‌తో పాటు ఇద్దరు బాలురు కలిపి మొత్తం నలుగురిని ఎస్ఎన్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద అరెస్టు చేసి వారి నుంచి దొంగలించబడిన రెండు పొట్టేళ్లు, ఒక మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

## ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు ప్రారంభం



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల క్రికెట్, మహిళల త్రోబాల్ ఆటల పోటీలను నంద్యాల ఎంఈఓ–2 శివప్రసాద్, గోస్పాడు ఎంఈఓ సురేంద్రలు ప్రారంభించా రు. ఈ పోటీల్లో దాదాపు 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపికైన జట్టు డిసెంబరు 13, 14న జరిగే నంద్యాల డివిజన్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందనితెలిపారు. ఎంఈఓశివప్రసాద్ మాట్లాడుతూ ఈ ఆటల పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్లు అసతుల్లా హుస్సేన్, పివి సుబ్బయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, భరత్ రెడ్డి, పద్మా రెడ్డి, పాల్గొన్నారు.

# 25మంది డిప్యూటీ ఎంపిడిఓల నియామకం



జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి

**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాకు 25మంది డిప్యూటీ ఎంపిడిఓలను నియమిస్తూ జడ్‌పి సిఈఓ జి నాసరరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయా ల వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా 25మందిని డిప్యూటీ ఎంపిడిఓలుగా డిప్యూ టేషన్‌పై కేటాయించినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ పోస్టుల్లో నియమించబడిన అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, అందరు కూడా సక్రమంగా విధులు నిర్వహించి గ్రామాల్లో ప్రభుత్వ సేవలు సకాలంలో నిర్వర్తించేలా కృషి చేయాలని సూచించారు.

# ట్రాన్స్ జెండర్స్‌కు గుర్తింపు సర్టిఫికేట్లు పంపిణీ



సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ట్రాన్స్ జెండర్ కమిటీ కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ, సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో 17మంది ట్రాన్స్ జెండర్స్ దరఖాస్తు చేసుకోగా 16మంది అర్హత సాధించారన్నారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఈ సర్టిఫికేట్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. సర్టిఫికేట్లు పొందిన 16మందికి విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు, ఇతర సంక్షేమ పథకాల లబ్ది చేకూరుతుందన్నారు. ఈ శిబిరం కార్యక్రమంలో ఏఆర్ఎంఓ డా. సునీల్, ప్రశాంత్, ప్రోగ్రాం మేనేజర్ విజయ, ఏఎన్ఎం రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఈఏపీ డివిజన్ స్థాయి టోర్నమెంట్కు ఉపాధ్యాయులు ఎంపిక



గోనెగండ్లలో ఉపాధ్యాయులు క్రికెట్ ఆడుతున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్:** ఎల్ ఏపీ డివిజన్ స్థాయి ఆటల పోటీలకు శనివారం పురుష స్త్రీ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు పీఈటీ ఉపాధ్యాయులు జాకీర్రుస్సేన్, నరసింహులు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్ ఏపీ టోర్నమెంట్ పోటీలలో బాగంగా మండల స్థాయిలో పురుష స్త్రీ ఉపాధ్యాయులకు పోటీలు నిర్వహించి డివిజన్ స్థాయికి ఎంపిక చేశారు. క్రికెట్ పోటీలకు 16 మంది పురుష ఉపాధ్యాయులను.త్రోబాల్ పోటీలకు 12 స్త్రీ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. డివిజన్ స్థాయి పోటీలు డిశంబరు నెల 13,14 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ, పాఠశాల హెచ్ఎం నాగభూషనం, సుంకేశ్వరి, మన్సూర్రుస్సేన్, మండలంలోని ప్రతి ఉన్నత పాఠశాల హెచ్ఎంలు పాల్గొన్నారు.

# పీఎంఏవైకి 488దరఖాస్తులు



చాగలమర్రిలో సర్వేను పరిశీలిస్తున్న ఏఈ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల వ్యాప్తంగా పీఎంఏవై కింద గృహ నిర్మాణాల కొరకు 488 దరఖాస్తులు వచ్చాయని హౌసింగ్ ఏఈ నవీన్ తెలియజేశారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని సర్వేని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి పీఎంఏవై కింద గృహ నిర్మాణాలకై గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఉండి నిర్మాణాలకై దరఖాస్తుల స్వీకరణ ఈనెల 30వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. నేడు ఉదయం కూడా అన్ని సచివాలయాల్లో లేదా హౌసింగ్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఏఈ వివరించారు. కార్యక్రమంలో ఇఞజనీరింగ్ సహాయకులు,వర్క్ ఇన్స్పెక్టర్ ఓబులేసు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి పల్లకి సేవ



పల్లకిసేవ దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** శుక్రవారం పురస్కరించుకొని ఆలయంలో శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో పూజించి పల్లకిపై కూర్చొనబెట్టి, ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించారు. ఈ పల్లకిసేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ శ్రీనివాస రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అమూల్య ఆత్మకు శాంతి చేకూరేలా నిందితుడిని ఉరి తీయాలి

ఎస్టీ సాధన పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు వెంకటనాయుడు

**వెల్దుర్తిరూరల్,మేజర్‌న్యూస్‌:** గత రెండురోజుల క్రితం అనంతపురంలో జరిగిన తల్లి, కుమారుడు అనుమానస్పద మృతి అమూల్య ఆత్మకు శాంతి చేకూరేలా నిందితుడిని ఉరితీయాలని ఎస్టీ సాధన పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు వెంకటనాయుడు డిమాండ్ చేశారు. ఈ శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ మృతురాలు అమూల్య తల్లిదండ్రులకు ఎదురైన ఈ దుస్థితి మరి ఏ తల్లిదండ్రులకు రాకూడదని, అత్తింటి వారి వేధింపులకు మరో మహిళ బలికాకుండా ఉండాలంటే అమూల్య భర్తను ఉరితీయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సూర్య



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**– జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి**


మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు

**ఆదోని, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు శనివారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు ఏలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించి పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం వ్యవసాయ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతులకు అవసరమైన పరికరాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి నాయుడు, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఆరేకల్ రామకృష్ణ, ఎల్లెల్సి టివి చైర్మన్ రామస్వామి, జై శంకర్, రంగన్న, ఆదోని టౌన్ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, లక్ష్మీ నారాయణ, కృష్ణారెడ్డి, బసవరాజు, నాగరాజు, రమేష్, ధనసింగ్, రాముడు, సదేష్, భగవాన్ సింగ్, హనుమాన్ సింగ్, వీరసింగ్, లక్ష్మన్న, బాలు, రాజబాబు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో పాఠశాల అధ్యాపక బృందం

**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. భాస్కర్ తెలిపారు. 9వ తరగతి విద్యార్థి అభిషేక్ రాజు అండర్ – 17 సాఫ్ట్‌బాల్ నందిని అండర్ –17 బేస్‌బాల్ , అర్చన అండర్ – 14 బేస్‌బాల్ క్రీడలలో జిల్లాస్థాయిలో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వీరు అహోబిలం, కాకినాడ, చిత్తూరులలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్‌ను పాఠశాల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# తిమ్మాపురంలో వ్యవసాయ కళాశాల విద్యార్థుల శ్రమదానం


ఆరోగ్య కేంద్రం పరిధిలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు తిమ్మాపురం గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జాతీయ సేవా పథకంలో భాగంగా విద్యార్థులు పలుచోట్ల శ్రమదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, చావిడి వద్ద, అంకాలమ్మ ఆలయం వద్ద పరిసరాలను శుభ్రపరిచారు. విద్యార్థులు చేసిన శ్రమదానాన్ని గ్రామస్తులు అభినందించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజున నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా.వి.జయలక్ష్మి, ఎంపీహెచ్‌ఈఓ హుస్సేన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జ్ డా.ఉమామహేశ్వరీ, ఎన్.మాధవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ తరపున సంస్కృత అధ్యయనం


మాట్లాడుతున్న వక్తలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో శనివారం సుంకేసుల రోడ్డులోని స్థానిక సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల నందు సర్టిఫికేట్ కోర్స్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని వివేకానంద సంస్కృత పాఠశాల పూర్వ సంస్కృత ఉపాధ్యాయులు బచ్చు సుబ్రమణ్యం, రిటైర్డ్ మెడికల్ టిబి ఆఫీసర్ డా.మోక్షేశ్వరుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదట డా. మోక్షేశ్వరుడు మాట్లాడుతూ మన రుషులందరు శాస్త్రవేత్తలని, ప్రపంచం నలుమూలల నుండి నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాలకు అనేకమంది వచ్చి సంస్కృత భాషలో ఉన్న మన గ్రంథాలను అధ్యయనం చేసే వారన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్రమోడీ, నలంద విశ్వ విద్యాలయాన్ని పునరుద్ధరింప చేయడమే కాకుండా ఇలాంటి సర్టిఫికేట్ కోర్సు ద్వారా అందరూ సంస్కృతం అభ్యసించాలని, వారి వారి రంగాలలో పురోగతి సాధించాలని ఇలాంటి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వివేకానంద పాఠశాల పూర్వ సంస్కృత పండితులు బచ్చు సుబ్రమణ్యం మాట్లాడుతూ సంస్కృతం ఒక సంస్కరింపబడిన భాష అన భారతదేశం సంస్కరింపబడిన దేశమని తెలుపుతూ మన గ్రంథాలన్నీ సంస్కృత భాషలోనే ఉన్నాయని తెలిపారు. సెయింట్ జోసేఫ్ కాలేజీ ప్రిన్సిపల్ శాంతమ్మ, వైస్ ప్రిన్సిపల్ డా. వెంకట సత్యనారాయణలు మాట్లాడుతూ సంస్కృతం మనకు అత్యంత అవసరమని తెలుసుకున్నప్పుడే పదిరోజుల్లో సంస్కృతం మాట్లాడడం నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల సంస్కృత ఆచార్యులు సునీల్ కుమార్ శర్మ మాట్లాడుతూ సంస్కృతం ఒకసారి నేర్చుకుంటే ఎప్పటికీ గుర్తుంటుందన్నారు. ఈ సర్టిఫికేట్ కోర్సు శిక్షణ ఇవ్వడానికి సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ నుండి వచ్చిన కుమారి సంధ్య, సెయింట్ జోసెఫ్ కళాశాల డీన్ శౌర్య, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, సంస్కృత పండితులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంస్కృత శిక్షకురాలు కుమారి ఖేతావత్ సంధ్య బాయి పాల్గొన్నారు.

# శ్రీ సంకల్ప్ ఒలింపిడ్ స్కూల్ లో ఘనంగా జరిగిన క్రాఫ్ట్ కార్నివాల్





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణం లోని బాలాజీ కాంప్లెక్స్ లో గల శ్రీ సంకల్ప్ ఒలింపిడ్ స్కూల్ లోశనివారం నిర్వహించిన క్రాఫ్ట్ కార్నివల్ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పాల్గొనడానికి పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. పిల్లలతో కలిసి సృజనాత్మక కార్యకలాపాలు చేయడానికి అవకాశం దొరకడంతో తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి పాఠశాల నిర్వహణ ప్రత్యేక సదుపాయాలు కల్పించి, ప్రతి కుటుంబాన్ని ప్రోత్సహించింది. తల్లిదండ్రులు “ఇలాంటి కార్యక్రమాలు పోటీ మాత్రమే కాకుండా పిల్లలతో గడిపే ఆహ్లాదకరమైన సమయం కూడా అవుతాయి” అని అభిప్రాయం వ్యక్తం చేస్తూ నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మేనేజ్‌మెంట్ ప్రోత్సాహపూర్వక బహుమతులు అందజేసింది. విజేతలకు ప్రత్యేక బహుమతులతో సత్కారం చేయగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ గుర్తింపుగా బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు, పిల్లలు, ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా గడిపిన ఈ క్రాఫ్ట్ కార్నివాల్ కార్యక్రమం స్కూల్ వాతావరణాన్ని మరింత హర్షోద్వేగాలతో నింపింది.

# మెగా తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశంపై ప్రత్యేక దృష్టి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా డిసెంబరు 5వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశం(మెగా పేటిఎం 3.0) నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహణపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య బంధాన్ని మరింత బలపరచడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. డిసెంబరు 5న ఉదయం 9గంటల నుండి జిల్లాలోని మొత్తం 1468పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమం జరిగిందని, ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, సామాజిక కార్యకర్తలతో పాటు తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వేదిక విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయడానికి తోడ్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించే క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ప్రాజెక్టులు, కిట్ ప్రదర్శనలు కూడా ఉంటాయని, హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి లోకనాథ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

# ఏడాదిగా కనిపించని అంగన్వాడీ కార్యకర్త..!

**-చనిపోయిందా? ఎక్కడికైనా కనిపించకుండా పోయిందా..?**
**-ఇన్చార్జి కార్యకర్తతోనే విధులు నిర్వహణ..**
**-గౌరవ వేతనం డ్రా చేస్తున్నారని ఆరోపణ..?**
**-మార్చి నెల వరకు సహాయం చేశాం: సిడిపిఓ**
**-షోకాజ్ నోటీసులు యిచ్చి అధికారుల ఆదేశాల మేరకు నియామకం చేస్తాం**

**చాగలమర్రి,మేజర్‌న్యూస్:** చాగలమర్రి మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామంలో మూడవ అంగన్వాడి సెంటర్‌లో పనిచేయుచున్న ప్రమీల అనే అంగన్వాడీ కార్యకర్త ఏడాదిగా కనిపించకపోవడంతొ చర్చనీయాంశంగా మారింది. అంగన్వాడి కార్యకర్త ప్రమీల ఈ ఏడాది జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని అనారోగ్య రీత్యా ఇబ్బందులు ఎదుర్కొంది. ఏడాది మార్చిలో పూర్తిగా ఇబ్బందులు పడి మంచం మీద జీవనం కొనసాగేది. చుట్టుపక్క వారి వివరాల మేరకు కాల కృత్యాల నిమిత్తం బాత్రూంలోకి వెళ్లి కింద పడడంతో కాలు జారి పడటంతో కాలు ఫ్యాక్చర్ అయింది. ప్రమీల అంగన్వాడి సెంటర్‌కు విధులకు రాలేక ఇబ్బందులకు గురి అయ్యేది. తోటి కార్యకర్తలు సహాయకులు అధికారులు రెండు మాసాలు మానవతాధిక్పథంతో జీతాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తర్వాత పూర్తిగా ఇబ్బందులు పడడంతో సెంటర్ కూడా రాలేని స్థితిలో ఉన్నందున జీతాలు ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి కానీ, ఆమె నడవలేని స్థితిలో ఆరోగ్యం సహకరించని స్థితిలో, చుట్టుపక్కల వారు బంధువులు కడప హాస్పిటల్‌కి తీసుకెళ్లారని తెలిపారు. అయితే ఆనాటి నుండి ఇంతవరకు ఆమె ఉందా చనిపోయిందా అనే విషయం అర్థం కావడం లేదు. సెంటర్ను ఇన్చార్జి ఇచ్చి ఇక్కడ ఉన్న సహాయ కార్యకర్త విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు పది నెలలు కావస్తున్న ప్రమీల అంగన్వాడి కార్యకర్త ఉందా చనిపోయిందాఅనేది ప్రశ్నార్థకంగా ఉంది. గ్రామంలో విచారిస్తే ప్రమీల 8 మాసాల క్రితం కడప హాస్పిటల్ కి తీసుకెళ్లారని తరువాత ఇంతవరకు ఆమె ఆచూకీ లేదని వివరణ ఇచ్చారు. ఆమెకు వచ్చే జీతాలు మాత్రం డ్రాచేశారని గ్రామస్తులు తెలిపారు.


అంగన్వాడి కార్యకర్త ప్రమీల (ఫైల్ ఫోటో )

దాదాపు ఏడాదికావస్తున్న ప్రమీల చనిపోయిందా జీవించి ఉందా అనేదితీర్చలేకపోవడం కొసమెరుపు

**ప్రమీల అంగన్వాడి కార్యకర్త జీవంతో ఉందా చనిపోయిందా అనేది అయోమయంగా ఉంది: సిడిపిఓ తేజేశ్వరి :** ముత్యాలపాడు మూడవ సెంటర్ లో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్త ప్రమీల జీవంతో ఉందా చనిపోయిందా అనేది అయోమయ పరిస్థితిగా ఉందని ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉమెన్%డ% చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరి మేజర్ న్యూస్ వివరణ కోరగా : గత ఏడాది మార్చి నెలలో అనారోగ్య రీత్యా మెడికల్ లీవ్ తీసుకొందని ఆనాటి నుండి ఈరోజు వరకు ప్రమీల సెంటర్కు లో కానీ, ముత్యాలపాడు గ్రామంలో కానీ కనిపించడం లేదని తెలిపారు. ఇప్పటికే ఆమెకు సోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని, ఆమె లేనందున నోటీస్ తిరిగి వచ్చిందన్నారు. మేము విచారించిన విచారణ ప్రకారం గ్రామస్తులు, ఇంటి పక్క వారు కడపకు హాస్పిటల్ తీసుకెళ్లారని, కడప హాస్పిటల్లో విచారించగా ఈ పేరు గల వ్యక్తి హాస్పటల్లో చేరలేదని వారు తెలిపారు అన్నారు. ఇంకో రెండుసార్లు సో కాదు నోటీసులు ఇచ్చి గ్రామ పెద్దలతో విచారించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

❍ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025లో మహిళల 200 మీ. & 400 మీ. ఈవెంట్‌లో దీప్తి జీవాంజి (తెలంగాణ) రెండు స్వర్ణ పతకాలు సాధించింది. అయితే ఇవి ఎక్కడ జరుగుతున్నాయి?
- ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్

❍ భారతదేశంలో మొట్టమొదటి సెమీ కండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియంను టెక్నాలజీ చీఫ్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (టి-చిప్) ఎక్కడ ప్రారంభించింది?
- హైదరాబాద్

❍ ఉద్యోగులకు నెలసరి సెలవు తప్పనిసరి చేసిన తొలి రాష్ట్రం ఏది?
- కర్ణాటక

❍ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యువశాస్త్ర, సాంకేతిక నిపుణులను ఆకర్షించేందుకు 2025 అక్టోబరు 01 నుండి కొత్త వీసా కేటగిరి 'కె వీసా' ను ప్రవేశపెట్టిన దేశం ఏది?
- చైనా

❍ భారతదేశపు మొట్టమొదటి ధరించగలిగే పేమెంట్ సిస్టమ్‌ను ప్రారంభించడానికి మ్యూజ్ వేరబుల్స్ సంస్థ నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అయితే దీన్ని రూపొందించినది ఎవరు?
- ఐఐటి, మద్రాసు

❍"ఆమె సూర్యుడిని కబళించినది" - పుస్తకాన్ని ఇటీవల ఏ.పి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. కాగా ఆ పుస్తక రచయిత ఎవరు?
- లక్ష్మీ ముగ్ధశ్వర్ పురి

❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐసియుఎన్)లో ఇటీవల సభ్యత్వం పొందిన దేశం ?
- అర్మేనియా

❍ రక్షణ రంగంలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు సంచార పంపిణీ సహకారానికి సంబంధించి భారత్ ఏ దేశం మధ్య ఇటీవల 3 కీలక ఒప్పందాలు కుదిరాయి?
- ఆస్ట్రేలియా

❍ నకిలీ మద్యం అమ్మకాలను అరికట్టడానికి ఎక్సైజ్ సురక్ష యాప్‌ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?
- ఏ.పి.

❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ నుండి అధికారికంగా గుర్తింపు పొందిన దేశంలోని తొలి డ్యూగాంగ్ కన్జర్వేషన్ రిజర్వు ఏ రాష్ట్రంలో ఉంది?
- తమిళనాడు

❍ వన్డేల కోసం టీమ్ ఇండియాకు బిసిసిఐ కొత్త కెప్టెన్‌ను నియమించింది. రోహిత్ స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సారథి ఎవరు?
- శుభమన్ గిల్

❍ దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో భారత్ 22 పతకాలు సాధించి 10వ స్థానంలో నిలిచింది. అయితే తొలి స్థానంలో ఉన్న దేశం ఏది?
- బ్రెజిల్. (మొత్తం 44, స్వ.15, ర.20, కా.9)

❍ ఇటీవల ఎమ్3ఎమ్ హురున్ ఇండియా సంపన్నుల జాబితాను విడుదల చేసింది. దాని ప్రకారం రూ. 2.84 లక్షల కోట్ల సంపదతో భారతదేశపు అత్యంత సంపన్న మహిళగా నిలిచింది ఎవరు?
- రోషిణి నాడర్ మల్హోత్రా.

❍ వేలిముద్రల మోసాలు అరికట్టడానికి పామ్ సెక్యూర్ డివైస్ అనే వినూత్న బయోమెట్రిక్ సాధనాన్ని అభివృద్ధి చేసిన ఐఐటి ఏది?
- కాన్పూర్

❍ ఇటీవల మలేషియాలో జరిగిన వరల్డ్ సోషల్ సెక్యూరిటీ ఫోరమ్‌లో భారత్‌కి అరుదైన గౌరవం దక్కింది. సోషల్ సెక్యూరిటీలో రాణించినందుకు గాను మనదేశం అందుకున్న అవార్డు ఏది?
- ఇంటర్నేషనల్ సోషల్ సెక్యూరిటీ అసోసియేషన్

❍ ఇటీవల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ సంబంధించి రెండు కీలక బదిలీలు జరిగాయి. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ డైరెక్టర్ జనరల్‌గా, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ డైరెక్టరుగా నియామకం అయిన వారి పేర్లేంటి?
- ప్రవీణ్ రంజన్, ప్రవీణ్ కుమార్.

❍ ఇంపాటియెన్స్ రాజిబియానా అనే కొత్త బాల్సమ్ పుష్ప జాతిని ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
- అరుణాచల్‌ప్రదేశ్

❍ 2025 హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ ఎంత?
- 85 (2024తో పోలిస్తే 5 స్థానాలు తగ్గింది)

❍ ఇటీవల రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం భారతదేశంలోని ఏ రాష్ట్రంలో యుపిఐ లావాదేవీల తలసరి వినియోగ తీవ్రత ఎక్కువగా ఉంది?
- తెలంగాణ

❍2025-26 సం.నకు యుఎన్ గ్లోబల్ జియోస్పేషియల్ ప్రాంతీయ కమిటీకి సహ ఛైర్ పర్సన్‌గా ఏ దేశం ఎన్నికైంది?
- భారత్

❍ అధిక దిగుబడినిచ్చే ఎక్కువ కాలం పండించే పత్తి సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అక్టోబరు 2025లో ప్రారంభించిన మిషన్ ఏది?
- కపాస్ క్రాంతి మిషన్

❍ దాడులు, వేధింపులకు గురయ్యే హిజ్రాలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం అరణ్ (రక్షణ) పేరుతో వసతి గృహాను ప్రారంభించింది?
- తమిళనాడు

❍ భారతదేశం యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కి 2026-2028 కాలానికి సభ్యదేశంగా ఎన్నికైంది. కాగా ఈ యుఎన్‌హెచ్‌ఆర్‌సి ఏ సం.లో స్థాపించబడినది?
- 2000

❍ భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ వాహనాలు మరియు బ్యాటరీ సబ్సిడీలకు ఏ దేశం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) లో ఫిర్యాదు చేసింది?
- చైనా

❍ ఫిలిప్పైన్స్‌లోని మనీలాలో నిర్వహించిన మిసెస్ యూనివర్స్ విజేతగా భారత్‌కి చెందిన అమ్మాయి గెల్చింది. ఆమె ఎవరు?
- షెర్రీ సింగ్

❍ జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో చీనాబ్ నదిపై సవాల్ కోట ఎలక్ట్రిక్ ప్రాజెక్టును నిర్మించేందుకు పర్యావరణ కమిటీ అనుమతి ఇచ్చింది. అయితే దీని సామర్థ్యం ఎంత?
- 1856 ఎమ్.డబ్ల్యు.

❍వ్యవసాయ రంగంలో కృత్రిమ మేథ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ తెలంగాణ విశ్వవిద్యాలయం ఏ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకుంది?
- ఆస్ట్రేలియాలోని వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీతో

❍ ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు? అలాగే 2025 వరల్డ్ ఫుడ్ డే థీమ్ తెల్పండి?
- అక్టోబరు 16 (థీమ్ - హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫర్ బెటర్ ఫుడ్ & ఎ బెటర్ ఫ్యూచర్)

❍ ఫ్యూచర్ రెడీ రైల్వేస్ అనే థీమ్‌తో ఆసియాలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ రైల్వే ఎగ్జిబిషన్ 2025 ఎక్కడ జరిగింది?
- న్యూఢిల్లీలో




❍ ఇటీవల గనుల మంత్రిత్వశాఖ ఇటీవల సున్నపు రాయిని ప్రధానఖనిజంగా వర్గీకరించింది. అయితే సున్నపురాయి యొక్క రసాయన ఫార్ములా ఏమిటి?
- కాల్షియం కార్బోనేట్

❍ 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి ఆఫ్ గ్లోబల్ స్టాండర్డ్స్ అనే జాతీయ చొరవ కింద నామినేట్ చేయబడిన డ్జుకో లోయ ఎక్కడ ఉంది?
- నాగాలాండ్

❍ మలేషియాలో జరిగిన సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ 2025లో ఆస్ట్రేలియా విజేతగా నిలవగా, భారతదేశం రజిత పతకం గెల్చుకుంది. అయితే ఈ కప్ ఏ క్రీడకు సంబంధించినది?
- హాకీ

❍ ఇరుదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి బుద్ధుడి పవిత్ర అవశేషాలను ఏ దేశంలో ప్రదర్శనకు ఉంచినట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ ఇటీవల తెల్పింది?
- రష్యా

❍ వ్యవసాయ బోర్లన్నింటికి సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. దీన్ని ఎక్కడ తొలుత చేపట్టనున్నారు?
- నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూర్ మండలంలో 7500 బోర్లకు సౌరపలకలు. వ్యయం రూ. 258 కోట్లు. యస్.పి.డిసిఎల్ భరిస్తుంది.

❍ రెడీ, రెలెవెంట్ & రెసర్జెంట్ 11 : షేపింగ్ ఎ ఫ్యూచర్ రెడీ ఫోర్స్ పుస్తకాన్ని 2025 అక్టోబరు 14న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విడుదల చేసారు. అయితే రచయిత ఎవరు?
- అనిల్ చౌహాన్

❍ బెర్లిన్‌లో జరిగిన ప్రపంచ ఆరోగ్య సదస్సు 2025లో ప్రసంగించిన తొలి భారతీయ నటి ఎవరు?
- కృతిసనన్ (యుఎన్ఒ పాపులేషన్ ఫండ్ ఇండియాకి లింగ సమానత్వ రాయబారి)

ఈ సమావేశం థీమ్ విచ్ఛిన్నమవుతున్న ప్రపంచంలో ఆరోగ్యానికి బాధ్యత వహించడం.

❍ సస్టైనబుల్ ట్రేడ్ ఇండెక్స్ 2025లో ఇండియా ర్యాంక్ ఎంత?
- 23 (తొలి 3 స్థానాలు యుకె, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా)

❍ రాష్ట్రం నుండి బయటకు వెళ్ళే వ్యక్తుల రవాణా కోసం శ్రద్ధాంజలి పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?
- అస్సాం

❍ వన్యప్రాణుల చట్టం 1972ను సవరించిన మొదటి రాష్ట్రం ఏది?
- కేరళ (వన్యప్రాణుల సంరక్షణ కోసం ఇటీవల కోటి రూపాయలతో ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసింది)

❍ ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలిలో సభ్యదేశంగా (2026, జనవరి 01 నుండి 2028 వరకు 3 ఏళ్ళు)కు భారత ఎన్నోసారి ఎన్నికైంది.
- 7వ సారి (మొత్తం సభ్యదేశాలు 47, అధ్యక్షుడు ఓమర్ జ్నిబర్ (మొరాకో)

❍ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో తొలి మహిళ ఫ్లైట్ ఇంజనీర్‌గా ఎవరు నియమితులయ్యారు?
- భావనా చౌదరి

❍ ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ తొలి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అక్టోబరు 06న బాధ్యతలు స్వీకరించినది ఎవరు?
- డాన్ కట్జ్ (ఇంతకుముందు ఈ పదవిలో భారత సంతతికి చెందిన గీతా గోపినాథ్ ఉన్నారు)

❍ అంతర్జాతీయ స్థాయిలో జరిగే అన్ని ఫార్మాట్లలో కనీసంగా 50 మ్యాచ్‌లు ఆడిన భారత తొలి ఫాస్ట్ బౌలర్‌గా రికార్డ్ సాధించింది ఎవరు?
- జస్‌ప్రీత్ బుమ్రా

❍ సీసియం 137 రేడియోధార్మిక కాలుష్యాన్ని తగ్గించటానికి భారత దేశం ఏ దేశానికి ప్రష్యన్ బ్లూ క్యాప్సుల్స్‌ను బహుమతిగా ఇచ్చింది?
- ఇండోనేషియా

❍ భారతదేశంలో మొట్టమొదట గ్రీన్ ఫీల్డ్ ప్రైవేట్ యూనివర్సిటీ హార్టీఫుల్‌నెస్ అకాడమీ ఆఫ్ రీసర్చ్ & ఇన్నోవేషన్ (హెచ్ఎఆర్ఐ) ఎక్కడ ప్రారంభమయినది?
- తెలంగాణ, హైదరాబాద్.

❍ ఇటీవల శాస్త్ర రామానుజన్ ప్రైజ్ 2025 ఎవరికి ప్రధానం చేసారు?
- అలెగ్జాండర్ స్మిత్

❍ పంటలను ఆశించే చీడపురుగుల సమస్యకు పరిష్కారం దిశగా సోలార్ లైట్ ట్రాపర్ పద్ధతిని తెలంగాణాలోని ఆచార్య జయశంకర్ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు ఆలోచించారు. అయితే దీన్ని ఎక్కడ ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు?
- రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మామిడిపల్లిలో కొనారావుపేట మండలం



ప్రవీణ్ కుమార్, కంటెంట్ రైటర్

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

❍ అక్టోబరు 2025లో 10వ జాతీయ స్థాయి కాలుష్య ప్రతిస్పందన వ్యాయామం ఎక్కడ జరిగింది?
**– అక్టోబరు 05,06 తేదీలలో చెన్నైలో**

❍ సాక్షమ్ కౌంటర్ మానవ రహిత వైమానిక వ్యవస్థను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
**– భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్**

❍ భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏ రోజున జాతీయ తపాలా దినోత్సవాన్ని జరుపుకుంటారు?
**–అక్టోబరు 10న(1854లో లార్డ్ డల్హౌసి స్థాపించారు)**

❍ “ I am Giorgia - MyRoots, MyPrinciples” ఏ దేశ ప్రధాని ఆత్మకథ? అలాగే దీనికి ముందు మాట ఏ దేశ ప్రధాని రాసారు?
**–ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనీ. దీనికి భారత ప్రధాని నరేంద్రమోడి ముందుమాట రాసారు.**

❍ ఏ అంతర్జాతీయ సంస్థ భారతదేశంలో తొలిసారిగా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్నోవేషన్ ఫండ్ అనే ప్రత్యేక నిధిని ప్రారంభించింది?
**– యునిసెఫ్**

❍ దక్షిణ భారతదేశంలోనూ మరియు తెలంగాణాలోను మొదటి పూర్తి స్థాయి సౌరశక్తి గ్రామంగా గుర్తింపు పొందినది ఏది?
**– కొండారెడ్డిపల్లి (నాగర్ కర్నూల్)**

❍ భారత ప్రధాని నరేంద్ర మోడి నిజ జీవితం పై మేరా దేశ్ పెహెలే సంగీత ప్రదర్శన ఎక్కడ నిర్వహించబడినది?
**– హైదరాబాద్**

❍ హెచ్ 125 సౌర హెలికాప్టర్ల తయారీ కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేయనున్నట్లు ఎయిర్ బస్ 2025 అక్టోబరు 01న ప్రకటించింది?
**– కర్ణాటకలోని కోలారు జిల్లా వెమగల్ లో**

❍ ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో భారత అథ్లెట్లు నిషాద్, సిమ్రన్ శర్మ పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. నిషాద్ కుమార్ ఏ రాష్ట్రానికి చెందిన వాడు?
**– ఉత్తరప్రదేశ్ (2.14 మీ. జంప్‌తో అగ్రస్థానంలో) 2020, 2024 పారా ఒలంపిక్స్‌లో కాంస్యం గెలిచాడు.**

❍ దీపావళిని స్టేట్ హాలిడేగా ప్రకటించిన 3వ అమెరికా రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. అయితే మొదటి రెండు ఏవి?
**– పెన్సిల్వేనియా, కనెక్టికట్**

❍ సముద్ర రక్షణ గురించి అవగాహన పెంచడానికి ప్రపంచంలో మొట్టమొదటి ప్రత్యక్ష నీటి అడుగున ఇంటర్వ్యూ ను ఏ ద్వీప దేశం నిర్వహించినది?
**– పలావ్**

❍ శత్రు దేశాల డ్రోన్ల ముప్పు నుండి దేశ సరిహద్దులను రక్షించుటకు ప్రవేశపెట్టిన స్వదేశీ యాంటి డ్రోన్ అడ్ సిస్టమ్ Saksham ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
**– భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్**

❍ నెపోలింక్స్ బనా బిటనె అనే కొత్త కందిరీగ జాతి ఏ రాష్ట్రాలలో కనుగొనబడింది?
**– పశ్చిమ బెంగాల్**

❍ స్థిరమైన పర్యాటక అభివృద్ధి మరియు వారసత్వ పరిరక్షణ చర్యలకు గాను ఏ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిష్టాత్మక గ్లోబల్ టూరిజం అవార్డు 2025 ను గెల్చుకుంది?
**– ఆంధ్రప్రదేశ్**

❍ సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పరిరక్షించి నందుకు మైసూరుకి చెందిన ఏ ప్రజా ఉద్యమానికి 31వ డాక్టర్ ఎమ్.ఎస్. స్వామినాథన్ అవార్డు లభించింది?
**– సహజ సమృద్ధ**

❍ మహిళలకు, ఆడపిల్లలకు భద్రత కల్పించే లక్ష్యంతో 'మిషన్ శక్తి 5.0' ప్రోగ్రాంను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
**– ఉత్తరప్రదేశ్**

❍ ఇటీవల పదవీ విరమణ చేసిన ఆసియాలో మొదటి మహిళా లోకో పైలెట్ ఎవరు?
**– సురేఖ యాదవ్ (1989లో లోకో పైలెట్‌గా చేసారు. 2023లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడిపారు)**

❍ అంతర్జాతీయ సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలను లక్ష్యంగా చేసుకొని ఇంటర్‌పోల్ నేతృత్వంలో నిర్వహించబడిన ఆపరేషన్ పేరేంటి?
**– ఆపరేషన్ హైచీ-6 (Operation HAECHI VI)**

❍ భారతదేశంలో మొదటి మురికివాడ రహిత నగరంగా ఇటీవల ఏది నిలిచింది?
**– ఛండీగడ్**








❍ ఎబోవ్ & బియాండ్ - ఎక్స్‌ప్లోరింగ్ ద అమేజింగ్ వరల్డ్ ఆఫ్ ఏవియేషన్ పుస్తక రచయిత ఎవరు?
**–శివకుమార్ మోహంకా**

❍ ప్రతి ఏడాది అక్టోబరు 10న జాతీయ పోస్టల్ దినోత్సవంగా నిర్వహిస్తారు. అలాగే ఇదే రోజు ప్రపంచ మానసిక ఆరోగ్యపు రోజుగా కూడా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం ఏమిటి?
**– యాక్సెస్ టు సర్వీసెస్ - మెంటల్ హెల్త్ ఇన్ క్యాటస్ట్రోఫిస్ & ఎమర్జెన్సీస్**

❍ ప్రపంచ జంతు సంక్షేమ రోజుగా అలాగే జంతు ప్రేమికుల దినోత్సవంగా కూడా నిర్వహిస్తారు. అది ఏ రోజు?
**– అక్టోబరు 04**

❍ ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో రహదారిని భారత్‌కు చెందిన బోర్డర్స్ రోడ్ ఆర్గనైజేషన్ నిర్మించింది. ఇది ఎక్కడ ఉంది? అలాగే ఇది ఎంత ఎత్తులో ఉంది?
**– హిమాంక్ ప్రాజెక్టులో భాగంగా లధఖ్‌లో సముద్ర మట్టానికి 19,400 అడుగుల ఎత్తులో ఉంది.**

❍ హింస, దుర్వినియోగం మరియు దోపిడి నుండి పిల్లలను రక్షించడానికి ఏ దేశం మొట్టమొదటి జాతీయ బాలల భద్రతా విధానాన్ని ప్రారంభించింది?
**– ఫిజీ**

❍ ఇండియా మొబైల్ కాంగ్రెస్‌ను న్యూఢిల్లీలో ఎపుడు నిర్వహించారు? థీమ్ ఏమిటి?
**– అక్టోబర్ 8, ఇన్నోవేట్ టు ట్రాన్స్‌ఫామ్**

❍ పిఎమ్ ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ఎంపిక చేసారు. అయితే తెలంగాణ నుండి ఎన్ని జిల్లాలు ఎంపికయ్యాయి?
**4 (జనగామ, గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణ పేట)** (తక్కువ వ్యవసాయ ఉత్పాదకత కల్గిన జిల్లాల్లో ఎక్కువ ఉత్పాదకత సాధించడం. రానున్న 6 ఏళ్ళలో దీనికి 24 వేల కోట్లు వెచ్చిస్తారు).

❍ మానవ ముఖంతో చెక్కబడిన 12000 సంవత్సరాల నాటి పురాతన టి- ఆకారపు స్తంభాన్ని పురావస్తు శాస్త్రవేత్తలు ఏ దేశంలో కనుగొన్నారు?
**– తుర్కియే**

❍ టొబాకో ఫ్రీ యూత్ కాంపైన్ 3.0ను ఏ మంత్రిత్వశాఖలు సంయుక్తంగా ప్రారంభించాయి?
**– మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ & మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్**

❍ కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ తన కొత్త కేంద్ర స్టోర్‌ను ఎక్కడ ప్రారంభించింది?
**– ఛత్తీస్‌ఘడ్‌లోని కోర్బాలో (మహిళలే నిర్వహిస్తారు)**

❍ భారతదేశపు మొట్టమొదటి మెంటల్ హెల్త్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
**– దీపికా పదుకొనే**

❍ ఇటీవల ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ సోషల్ సెక్యూరిటీ అవార్డును ఏ దేశం గెల్చుకుంది?
**– భారత్**
భారత్‌లో 2015లో 19% మంది ప్రజలకు ఉన్న సామాజిక భద్రత 2025 నాటికి 64.3%కి చేరింది

❍ నాట్పోల్‌రెక్స్-ఎక్స్ పేరుతో భారత తీర రక్షక దళం విన్యాసాన్ని ఎక్కడ అక్టోబరు 05,06 తేదీలలో కొనసాగింది?
**– తమిళనాడులోని చెన్నైలో**

❍ రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు 2025 ఇటీవల ఎవరికి వచ్చింది?
**– సల్మాన్ ఖుర్షీద్**

❍ అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) 181వ సభ్య దేశంగా చేరిన దేశం ఏది?
**– మాల్దీవులు**

❍ అక్టోబరు 2025లో విశాఖ పట్నం ఓడరేవులో ప్రవేశపెట్టబడిన భారతదేశపు మొట్టమొదటి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్ పేరేంటి?
**– శివాలిక్**

❍ జాతీయ వ్యవసాయ ఈ-మార్కెట్‌ను భారత ప్రభుత్వం విస్తరించింది. కొత్తగా 9 వస్తువులను ఈ మార్కెటింగ్ పరిధిలోకి తేవడంతో వీటి సంఖ్య 247కి చేరింది. అయితే ఈ-నామ్‌ను ఎప్పుడు ప్రభుత్వం ప్రారంభించింది?
**– 2016 ఏప్రిల్ 14**

❍ న్యూఢిల్లీలో జరిగిన 2025 158ఎఫ్ జూనియర్ ప్రపంచకప్‌లో పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన దేశం ఏది?
**– భారత్**

❍ నార్వేలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 48 కిలోల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను ఏ పతకం గెల్చింది?
**– వెండి**

❍ మహాత్మాగాంధీ సేవా పురస్కారానికి ఇటీవల ఎంపికైన వారు ఎవరు?
**– రామచంద్ర గుహ**

❍ ఇటీవల ఏ దేశంలో భారత యుపిఐ చెల్లింపు వ్యవస్థ ప్రవేశపెట్టారు?
**– ఖతర్** (ఇది 8వ దేశం) 1) యుఎఇ, 2) సింగపూర్ 3) భూటాన్, 4) నేపాల్, 5) శ్రీలంక, 6) ఫ్రాన్స్, 7) మాల్దీవులు

❍ వారసత్వ పరిరక్షణను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించడానికి ఒడిశా ప్రభుత్వం పూరీ జగన్నాథ ఆలయ రికార్డులను భద్రపరచడానికి ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ పేరు ఏమిటి?
**– జ్ఞాన యజ్ఞ మండపం**

❍ భారతదేశపు మొట్టమొదటి జంతు జనన నియంత్రణ (ఎబిసి) శిక్షణ కేంద్రాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?
**– లక్నో**

❍ ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థలో ఒకటైన జపాన్ ఆ దేశపు ప్రధానిగా మొట్టమొదటిసారి ఓ మహిళను ఎన్నుకునేందుకు చర్యలు చేపట్టింది. ఆ మహిళ ఎవరు?
**– సునై తకాయిచి**

❍ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్ళొచ్చిన తొలి భారతీయుడుగా గుర్తింపు పొందిన శుభాంశు శుక్లాను కేంద్ర విద్యాశాఖ ఏ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది?
**– వికసిత్ భారత్ బిల్డథాన్ 2025**

❍ భారతదేశంలో మొదటి బాల్య వివాహ రహిత జిల్లాగా అవతరించిన బలోద్ ఏ రాష్ట్రంలో ఉంది?
**– ఛత్తీస్‌గఢ్**

❍ సహకార రంగంలో దేశ తొలి సిబిజి (కంప్రెస్డ్ బయో గ్యాస్) ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేసారు?
**– మహారాష్ట్రలోని అహల్యనగర్ జిల్లాలోని కోపర్గావ్‌లో**

**నోబెల్ ప్రైజ్ విజేతలు 2025**

❍ వైద్యం - మేరి ఇబ్రంకో ఫ్రెడ్ రామ్స్‌డెల్-అమెరికా, షిమోన్ సకగుచి (జపాన్) మానవ రోగ నిరోధక వ్యవస్థ పనితీరుపై.

❍ భౌతిక శాస్త్రం - జాన్ క్లార్క్, మిషెల్ డెకోరేట్ జాన్ ఎమ్ మార్టినిస్ (అమెరికా), పెద్ద అటామిక్ టన్నెలింగ్.

❍ రసాయన శాస్త్రం - సుసుము కిటగావా (జపాన్), రిచర్డ్ రాబ్సన్ (ఆస్ట్రేలియా), ఒమర్ ఎమ్ యాగి (అమెరికా) మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్

❍ సాహిత్యం - లాస్లో క్రస్న హోర్కయి (హంగేరి), 2005లో మ్యాన్ బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్, 2019లో నేషనల్ బుక్ అవార్డు

❍ శాంతి - మరియా కోరినా మచాడో (వెనుజులా) ప్రజాస్వామ్య హక్కుల పోరాటానికి.

❍ అర్థశాస్త్రం - జోయెల్ మోకిర్ (నెదర్లాండ్స్), ఫిలిప్ అఘియాన్ (ఫ్రాన్స్), పీటర్ హొవిట్ (కెనడా) (క్రియేటివ్ డిస్ట్రక్షన్)

❍తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్-బి రోగాల కట్టడిని ఇటీవల ఏ దేశం సాధించింది?
మాల్దీవులు (ఈ ఘనత సాధించిన ప్రపంచపు తొలి దేశం)

సూర్య
ఆదివారం | 30 నవంబరు 2025

# పార్టీలకు అతీతంగా సిఎం రిలీఫ్ ఫండ్

**:- 25మంది చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్**



బాధితులకు చెక్కులను అందిస్తున్న మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** పార్టీలకు అతీతంగా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి చెందిన 25మందికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. బాధితులు నాగమణి , నూర్ ఖాతున్, గుర్రెడ్డి గిరిధర్ రెడ్డి, ఉమా మహేశ్వరీ, అబ్దుల్ అజీమ్, నాసిమున్నీస, ఇక్బాల్ అహమ్మద్, సౌజన్య, లక్ష్మీదేవి, మొల్ల ఫాసియా, అమీనా బీబీ, జయమ్మ, అహ్మద్ ఖాన్, నఫీజ్ అంజ్యూం, ఉమ్మి ఐనాము, సుచరిత, అహ్మద్ అలీ బాషా, యోగానంద, స్నేహ, శంషాద్, తస్లీమా బేగం, మహమ్మద్ ఇమాదుద్దీన్, మైమున్న బేగం, శ్రీవాణి, ఇజ్రాయిల్‌లకు మొత్తం రూ. 15,74,999లు విలువ చేసే చెక్కులను అందచేశారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

# రోడ్ల నిర్మాణానికి రూ.105.66కోట్లు మంజూరు

**:- కలెక్టర్ డా.ఏ సిరి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పాడైపోయిన రోడ్ల పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భవనాల శాఖ ద్వారా రూ. 105.66కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి తెలిపారు. జిల్లాలోని రోడ్లు, భవనాల శాఖ పరిధిలో 222.18కి.మీల పొడవు గల రోడ్లకు సంబంధించిన మొత్తం ముప్పై పనులకు ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మంజూరులో భాగంగా కొన్ని ముఖ్యమైన రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి. ధణాపురం-హొళగుంద రోడ్డు (25.80కి.మీ) నిర్మాణానికి రూ. 13.70కోట్లు, బైచిగేరి-పెద్దకడుబూరు రోడ్డు (13.750కి.మీ) రూ. 6.40కోట్లు, ఎమ్మిగనూరు-మాలపల్లి-కోసిగి రోడ్డు(12.00 కి.మీ) రూ. 7.40కోట్ల నిధులు కేటాయించబడ్డాయని త్వరలోనే ఈ పనులకు టెండర్లను పిలిచి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్‌బి శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి మహేశ్వరరెడ్డిని ఆదేశించినట్లు కలెక్టర్ వివరించారు.

# దారి అక్రమణపై చర్యలు

**ఎమ్మిగనూరు టౌన్ , మేజర్‌న్యూస్:**

పట్టణంలోని 23వ వార్డులో మున్సిపల్ దారి అక్రమణ గురవుతున్న విషయాన్ని సూర్య వెలుగులోకి తెచ్చింది. ఇందుకు స్పందించిన మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్‌లు రోడ్డు పక్కన అక్రమంగా తవ్విన గుంతలను శనివారం మున్సిపల్ సిబ్బందితో పూడ్చివేశారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. అయితే మున్సిపల్ అధికారులు తీసుకున్న చర్యలు పట్ల ఇతరులు ఎక్కడ ఇలాంటి అక్రమణలకు పాల్పడకుండగా నిలిచిపోతారని ఆ కాలనీ వాసులు పేర్కొంటున్నారు.




వార్త ప్రచురితం ముందు,



వార్త ప్రచురితం తరువాత

# అభివృద్ధికి అందరి సహకారం అవసరం

**రైతు బిడ్డగా సాగు, త్రాగునీటికి ప్రత్యేక శ్రద్ధ**
**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**ప్యాపిలి, మేజర్ న్యూస్:** డోన్ నియోజకవర్గ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని, తాను ఒక రైతు బిడ్డనేనని, సాగు, త్రాగునీటికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గుడిపాడు, చంద్రపల్లె గ్రామ చెరువును ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్‌రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలు చంద్ర పల్లె గ్రామ చెరువును శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం చెరువు ప్రస్తుత పరిస్థితి, నీటి పారుదల సామర్థ్యం, వర్షాకాలంలో వచ్చే నీటి ప్రవాహం, సాగునీటి అవసరాలపై ఇరిగేషన్‌శాఖ అధికారులు నివేదికలను అందించారు. అదేవిధంగా ఎమ్మెల్యే కోట్ల, కలెక్టర్ రాజకుమారి గణియాలు చెరువు పరిసరాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి, స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలను, అవసరాలను తెలుసుకున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలతో కలిసి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనారు. వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన నీటి సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్జీ రూపంలో ప్రజలు, రైతులు అందించిన అర్జీలను



హుస్సేనాపురం గ్రామంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రతి సమస్య పరిష్కరిస్తామన్నారు. గుడిపాడు గ్రామంలో త్రాగునీటి సమస్య, సిసి రోడ్లు, హౌసింగ్ సమస్య ఉందని గుడిపాడు గ్రామ ప్రజలు కలెక్టర్ ఎదుట వాపోయారు. అందులో భాగంగానే హుస్సేనాపురం, వెంగళాపంల్లె, గుడిపాడు, చంద్రపల్లె గ్రామాల చెరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, డోన్ ఆర్‌డిఓ నరసింహులు, తహశిల్దార్ భారతి, వెటర్నరీ ఏడి విక్టర్, పిఆర్‌ఏఈ ప్రభాకర్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారి కళ్యాణి, మండల కన్వీనర్ మెట్టుపల్లి సుదర్శన్, టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఖాజాపీరా, చంద్రపల్లి లక్ష్మినారాయణ యాదవ్, సర్పంచ్ సరోజమ్మ, తొప్పెల శ్రీనివాసులు, కొంగనపల్లి మధు, నడిగడ్డ నాగేంద్ర, నల్లమేకలపల్లి రాజశేఖర్, రామ్మోహన్‌యాదవ్, ప్రిన్సిపాల్ మధుకుమార్, గండికోట పెద్ద రామాంజి, వెంగళాంపల్లె శంకర్, సీమ సుబ్బారెడ్డి, ఏనుగుమర్రి రాము, గార్లదిన్నె సుధాకర్, మాధవరం స్వామి, రమేష్‌గౌడ్, కడితం ప్రతాపరెడ్డి, వెంగళాంపల్లి శంకర్, కోదండరామయ్యయాదవ్, వెంకటప్ప, రాంబాబు, గుడిపాడు వెంకటరెడ్డి, ఓబులేసు, సుధాకర్‌గుప్తా, హుస్సేనాపురం చంద్రశేఖర్, తిమ్మారెడ్డి, సుంకిరెడ్డి పాల్గొన్నారు.

# మానవ జీవన గమనానికి మార్గదర్శి భగవద్గీత

**:- విజ్ఞాన పీఠం అధ్యక్షుడు డా.వి రామకృష్ణయ్య**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** మానవ జీవన గమనానికి మార్గదర్శి భగవద్గీత అని విజ్ఞాన పీఠం అధ్యక్షుడు డా.వి రామకృష్ణయ్య అన్నారు. శనివారం నగర శివారులోని జి పుల్లారెడ్డి నగర్‌లో విజ్ఞానపీఠంలో విహెచ్‌పి ఆద్వర్యంలో నగరంలోని 25పాఠశాలకు చెందిన 750మంది విద్యార్థులతో గీతా జయంతి సందర్భంగా భగవద్గీత కంఠస్థ పోటీలు, సామూహిక భగవద్గీత గానం నిర్వహించారు. ఈ సందర్బంగా డా.వి రామకృష్ణయ్య, విహెచ్‌పి సామాజిక సమరసత విభాగ్ కన్వీనర్ గోరంట్ల రమణలు మాట్లాడుతూ గత నెలరోజులుగా శ్రీమద్భగవద్గీతలోని 11వ అధ్యాయమైన విశ్వరూప సందర్శన యోగం అధ్యాయాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నేర్చుకున్న విద్యార్థులకు ఆశీస్సులు తెలియజేశారు. మానవ జీవన ప్రయాణంలో నిత్యం వచ్చే అనేక అవాంతరాలను అధిగమించడానికి మార్గదర్శనం చేయడంలో విశ్వంలో ఈ గ్రంథాన్ని మించింది లేదన్నారు. దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో నేడు భగవద్గీత సారాన్ని గ్రహించి అనుసరించే వారు కోట్లలో ఉన్నారన్నది అతిశయోక్తి కాదన్నారు. సభాధ్యక్షులుగా విజ్ఞానపీఠం కార్యదర్శి మాణిక్య రెడ్డి వ్యవహరించారు. ముందుగా కంఠస్త పోటీలు నిర్వహించారు. ప్రతి తరగతిలో అత్యుత్తమంగా శ్లోకాలు తెలిసిన ప్రతి తరగతికి 9మంది విద్యార్థులకు మొత్తం 80బహుమతులను అందచేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, ఈపూరి నాగరాజు, మాళిగి వ్యాస్‌రాజ్, మాళిగి భాను ప్రకాష్, గోవిందరాజులు, గిరిబాబు, చంద్రమోహన్, రంగారెడ్డి, రామిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, రణధీర్ రెడ్డి, స్వర్ణలత, ఉపేంద్ర, రేణుక, సుదర్శన్ రావు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు సందేశం ఇస్తున్న విజ్ఞాన పీఠం అధ్యక్షులు రామకృష్ణయ్య

# అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

**:- రహదారుల విస్తరణ పనులు మరింత వేగవంతం చేయండి**

**:- నగరపాలక అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, టెండర్ల ద్వారా పనులు పొందినప్పటికీ ప్రారంభించని గుత్తేదారులపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవన్‌లో కమీషనర్ విశ్వనాథ్‌తో కలిసి నగరపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సమీపంలోని 129ఎకరాల్లో పిపిపి ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజలకు అధునాతన సౌకర్యాలు, కార్పొరేషన్‌కి ఆదాయం వచ్చేలా రూపకల్పన చేసిన ప్రతిపాదనలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి, ఏపి అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ప్రతినిధులు వివరించారు. తాగునీటి సరఫరా మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉన్నప్పటికీ జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. అలసత్వం వహిస్తున్న గుత్తేదారులపై చర్యలు



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

తీసుకోవడంలో ఉదాసీనత తగదని హితవు పలికారు. ఇతర శాఖలతో సమన్వయం పెంచుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవార పేట బ్రిడ్జ్ వరకు రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని, కల్లూరు దర్వాజ వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంపునకు కృషి చేయాలని, ఎల్‌ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నగరాన్ని స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, నగర అభివృద్ధి విషయంలో ఏ అవకాశాన్ని వదలకుండా ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను ఆకర్షణీయంగా, అధునాతన సాంకేతిక అంశాలతో అహ్లాదకర వాతావరణంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సమీపంలోని 129ఎకరాల అభివృద్ధికి ఐకానిక్ టవర్, భవన సముదాయాల ఏర్పాటు వంటి అంశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్ చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ శివప్రసాద్, ఇంచార్జ్ సిపి బి వెంకటరమణ, ఆర్‌ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏపియస్‌పిడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం : మంత్రి టీజీ భరత్ :** నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని నగరంలోని ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో నగర అభివృద్ధికి నాంది అని



అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేస్తున్న మంత్రి

మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం రూ. 1.61కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నగర అభివృద్ధికి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం స్థానికంగా తాము చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తున్నామని ఇటువంటి సమయంలో కొందరు తమపై చేస్తున్న దుష్ప్రచారం తగదన్నారు. 18, 8, 45వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నగరం నడిబొడ్డులో హైకోర్టు బెంచ్ ఏర్పడడం ఎంతో ముఖ్యమని ఏ, బి, సి క్యాంపుల్లో ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు పరమేష్, మాణిక్యమ్మ, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.